ఆశీర్వదించండి..అండగా ఉంటా

నవతెలంగాణ-బెజ్జంకి



రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మండలాన్ని అభివృద్ధికి అనవాలుగా నిలబెట్టుకున్నామని.. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వాదించాలని అందరికి అండగా ఉంటానని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని రేగులపల్లి గ్రామ సర్పంచ్ జెల్లా ఐలయ్య అధ్వర్యంలో ఆశీర్వాద సభను బుధవారం ఏర్పాటుచేశారు. ఈ సభకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటా చేర్చానని రాబోయే ఎన్నికల్లో మరోసారి అవకాశమివ్వాలని గ్రామ ప్రజలను కోరారు. మండల, గ్రామ బీఆర్ఎస్ నాయకులు,గ్రామస్తులు హజరయ్యారు.

1

నవతెలంగాణ

నమ్మకు తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 19 అక్టోబర్ 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ ను వీడిన ఝరాసంగం జెడ్పీటీసీ

కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి

నవతెలంగాణ-ఝరాసంగం



సార్వత్రిక ఎన్నికల వేళ జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఝరాసంగం జెడ్పీటీసీ సభ్యులు వినిల నరేష్ రాష్ట్ర ఆర్థిక, వైద్య శాఖ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన జహీరాబాద్ అసెంబ్లీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రకటించడంతో బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలుస్తోంది. ఆయన వెంట రాష్ట్ర టీఎస్ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వెంకటేశం, మాజీ కౌన్సిలర్ నామా రవి కిరణ్, ఇతర నాయకులు ఉన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన అనంతరం ఎమ్మెల్యే మాణిక్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు.


కలెక్టర్ కార్యాలయంలో మీడియా సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



శాసనసభ ఎన్నికల రోజు వారి జిల్లా సమాచారాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అందించేందుకు మీడియా సెంటర్‌ను ప్రారంభించామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జె పాటిల్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ మీడియా సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా వారికి రోజువారి ఎన్నికల సమాచారాన్ని అందించేందుకు కలెక్టర్ కార్యాలయంలో మీడియా సెంటర్ ను ప్రారంభించామని అన్నారు. కేబుల్ మరియు శాటిలైట్ ఛానల్లో వచ్చే ఎన్నికల వార్తలను రికార్డ్ చేయడానికి ఎన్నికల వార్తలను వీక్షించడానికి టీవీలను ఏర్పాటు చేశామని, మీడియా వారికి ఎన్నికల వివరాలను అందించేందుకు కంప్యూటర్లను ఏర్పాటు చేశామని అలాగే ఎన్నికల నామినేషన్ సందర్భంగా జిల్లాలో గల నాలుగు నియోజకవర్గాలలో ప్రతిరోజు వేసిన నామినేషన్లు, అభ్యర్థుల అఫిడవిట్ వివరాలు అన్ని మీడియా సెంటర్‌లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని ఎన్నికల పోలింగ్ , కౌంటింగ్ సందర్భంగా మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ఐడి కార్డులను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే వివిధ పత్రికలు ఛానల్లో వచ్చే పెయిడ్ న్యూస్‌లను పరిశీలించేందుకు,పొలిటికల్ అడ్వర్టైజ్మెంట్లను ముందస్తుగా పరిశీలించి అనుమతులు మంజూరు చేసేందుకు మీడియా సెంటర్లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని (ఎంసీఎంసీ) కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ కన్వీనర్ ఎంసిఎంసి బి.రవికుమార్, కలెక్టరేట్ ఏవో రహమాన్, సమాచార పౌర సంబంధాల శాఖ డీఈ తిరుపతి నాయక్, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ రామేశ్వర్, ఎలక్షన్ డిటి శ్రీనివాస్, ఎంసిఎంసి సభ్యులు, సమాచార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ అసెంబ్లీకి 14వ సారి ఎన్నికలు



- 2018 వరకు 13 సార్లు.. 9 సార్లు కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు
- 2014, 18ల్లో వరుసగా కేసీఆర్ పోటీ.. గెలుపు
- కేసీఆర్ పోటీతో కీలకంగా మారిన గజ్వేల్ నియోజకవర్గం
- స్వతంత్ర అభ్యర్థులుగా సైదయ్య, అల్లం సాయిలు గెలుపు..

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రస్తుత 2023 సాదారణ ఎన్నికలతో కలిపి 14వ సారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 13 సార్లు ఎన్నికల జరగ్గా.. ఇందులో కాంగ్రెస్ పార్టీ ఎక్కువసార్లు విజయం సాధించింది. కాగా రాష్ట్ర ఏర్పాటు అనంతరం 2014లో తెలంగాణకు జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో కేసీఆర్ పోటీ చేసి విజయం సాధించి.. సీఎం అయ్యారు. అలాగే రెండోసారి 2018 ఎన్నికల్లోనూ ఇక్కడి నుంచి కేసీఆర్ పోటీ చేసి.. మరోమారు విజయ ఢంకా మోగించారు. ముచ్చటగా మూడోసారి కూడా ప్రస్తుత 2023 ఎన్నికల్లోనూ ఇక్కడి నుంచే పోటీ చేయడానికి కేసీఆర్ సిద్ధమయ్యారు. స్వరాష్ట్రానికి మొట్టమొదటి సీఎంను అందించిన నియోజకవర్గంగా గజ్వేల్ చరిత్ర సృష్టించింది. అలాగే గతంలో 1989, 2004 ఎన్నికల్లో గీతారెడ్డి గెలుపొంది గజ్వేల్‌కి మంత్రి హెూదాను చేశారు. అంతకు ముందు పోటీ చేసిన అభ్యర్థులెవరూ మంత్రులు కాలేకపోయారు.

గతం నుంచి పరిశీలిస్తే..

1957 నుంచి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 9 పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం సాధించారు. 1957లో కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాలరావు, 1962, 1967, 1972 కొడకండ్ల గ్రామానికి చెందిన సైదయ్య కాంగ్రెస్ తరపున బరిలోకి దిగి గెలుపొందారు. 1978లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వెంకటస్వామి పై గజ్వేల్ సైదయ్య స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొంది కాంగ్రెస్‌లో చేరారు. నాలుగు పర్యాయాలు గజ్వేల్ సైదయ్య కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొంది రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారు. 1983లో సెట్టింగ్ ఎమ్మెల్యే సైదయ్య పై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన అల్లం సాయిలు గెలుపొందారు. అప్పుడు ఏర్పడ్డ తెలుగుదేశం పార్టీలో అల్లం సాయిలు చేరారు. 1985లో టీడీపీ అభ్యర్థి బి సంజీవరావు గెలుపొందారు. 1989లో గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల్లో డాక్టర్ గీతారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి సంజీవరావు పై గెలుపొందారు. 1994లో గీతారెడ్డిపై టీడీపీ అభ్యర్థి విజయ రామారావు గెలుపొందారు. 1999లో అసెంబ్లీ సంజీవరావు విజయం సాధించారు. 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి నంది దుర్గయ్య పై కాంగ్రెస్ అభ్యర్థి గీతా రెడ్డి విజయం సాధించారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడ్ స్థానం నుంచి జనరల్ స్థానంగా మారింది. 2009లో జరిగిన గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల్లో తూముకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో జరిగిన తొలి రాష్ట్ర ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలుపొందారు. అలాగే 2018లో ఎన్నికల్లో నూ వరుసగా రెండోసారి కేసీఆర్ గెలుపొందారు. కాగా 1957 నుండి 2009 వరకు గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎస్సీ రిజర్వ్ ఉండగా.. 2009లో జనరల్ స్థానానికి మారడంతో రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేకత సంతరించుకుంది.

గజ్వేల్ లో ఎక్కువసార్లు గెలిచింది గజ్వేల్ సైదయ్య..

గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు 13 సార్లు ఎన్నికల జరగ్గా.. అందులో కాంగ్రెస్ అభ్యర్థిగా స్థానికులు గజ్వేల్ సైదయ్యను నాలుగు సార్లు గెలిపించారు. అదేవిధంగా గీతారెడ్డి రెండుసార్లు, బెజ్జం సంజీవరావు రెండుసార్లు గెలిచారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు సార్లు విజయం సాధించారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలు

నవతెలంగాణ-ఝరాసంగం



ప్రభుత్వ పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చుక ంటున్నారని మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్.చంద్రశేఖర్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పార్టీలకు అతీతంగా పథకాలను మంజూరు చేస్తామ న్నారు. 'వస్తున్న.. మీ కోసం...' కార్యక్రమంలో భాగంగా ఝరాసంగం మండల ంలోని చిలమామిడి, జీర్లపల్లి, జూనేగా వ్, ఇస్లాంపూర్, ఎడాకులపల్లి, చిల్కపల్లి, గినియర్ పల్లి, ఈదులపల్లి, దేవరం పల్లి గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీలను బీఆర్ఎస్ కాపీ కొట్టిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వకుండా, ఇచ్చిన నోటిఫికేషన్‌లో పరీక్షపత్రాలను లీక్ చేసి నిరుద్యో గుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని విమర్శిం చారు. కాంగ్రెస్ అధికారం వచ్చిన ఏడాదిలో 2 లక్షల ఉద్యో గాలు నింపుతామన్నారు. ఈ నియోజకవర్గంపై పరాయి పెత్తనం అవసరం లేదని, ఈ ప్రాంతబిడ్డగా తనకు అవకా శం కల్పిస్తే కనివిని ఎరుగని రీతిలో జహీరాబాద్ నియో జకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కేసీఆర్ నియతృత్వ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని.. నవం బర్ 30న ఓటు రూపంలో బుద్ది చెప్తారని జోష్యం చెప్పారు. కోహిర్ చౌరస్తా నుంచి జీర్లపల్లి వరకు రోడ్డు వేపిస్తానని హా మీ ఇచ్చారు. ప్రతి గ్రామానికి రోడ్డు, బస్సు సౌకర్యం కల్పి స్తామన్నారు. బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి వస్తే కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని మార్కెట్లో వేలం వేసి అమ్ముతారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు...

కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్శితులై, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని విశ్వసించి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కార్యకర్తలను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియో జకవర్గ ఇంచార్జ్ ఉజ్వల్ రెడ్డి,మండల అధ్యక్షుడు హన్మంత్ రావు పటిల్, ఎంపీపీ కటికే దేవదాస్, వైస్ ఎంపీపీ మల్లన్న పటిల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైపు.. మదన్‌రెడ్డి చూపు



- ఫలించని బుజ్జగింపులు
- కేసీఆర్ కుటుంబం నచ్చజెప్పినా వినని ఎమ్మెల్యే
- సునీతకు మద్దతిచ్చేందుకు ససేమిరా
- కార్యకర్తల ఒత్తిడి మేరకు పోటీలోకి..
- బుధవారం కార్యకర్తలతో రహస్య మంతనాలు
- కాంగ్రెస్ లేదంటే రెబల్‌గా పోటీ

నవతెలంగాణ-మెదక్‌ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. సీఎం కేసిఆర్ కుటుంభానికి అత్యంత సన్నిహితుడైన నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మధన్ రెడ్డికి టికెట్ రాకపోయే సరికి తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. నెల రోజులుగా ఓపిక పట్టిన ఆయన తాడోపేడో తేల్చుకునేందుకు సిద్దమవుతున్నారు. కేసిఆర్, కేటీఆర్, కేసిఆర్ భార్య శోభ సైతం మధన్ రెడ్డినీ బుజ్జగించి నా ఫలితం లేకుండా పోయింది. నాయకుల వద్ద ఒకే అన్నట్లు ఉంటున్నా నియోజక వర్గానికి వచ్చే సరికి కార్యకర్తల నుంచి వత్తిడి రావడంతో పోటీ చేయక తప్పదంటున్నారు. నియోజక వర్గం లో రహస్య మంతనాలు జరుపతున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ లేదంటే రెబల్ అభ్యర్థిగా పోటీ చేయడం ఖాయమంటున్నారు.

రహస్య మంతనాలు

బీ అర్ ఎస్ మ్మెల్యే మధన్ రెడ్డి బుధవారం నర్సాపూర్ నియోజక వర్గం లోని హత్నూర ఇతర ప్రాంతాల్లో నాయకులు, కార్యకర్తల తో రహస్య సమావేశాలు నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం అనివార్యమని ప్రకటించినట్లు చెబుతున్నారు. ఫామ్ హౌస్లో జరిగిన సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు పోటీ చేసి తీరాలని వత్తిడి తెచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే అనుచరులు గట్టిగా పట్టు పట్టడంతో మధన్ రెడ్డి సైతం పోటీకి సిద్దం అన్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే అనుచరులు సునీతా లక్ష్మా రెడ్డి తో కలిసి పనిచేయడానికి ససేమిరా అంటున్నారు. నువ్వా నేనా అన్నట్లు మధన్ రెడ్డి వెర్సెస్ సునీతా మధ్య రాజకీయాలు నడిచాయి. అందుకే ఎమ్మెల్యే అనుచరులు బీ అర్ ఎస్ టికెట్ సునితకిస్తే మద్దతు ఇచ్చేది లేదంటూ తేల్చి చెబుతున్నారు. సునీతా ఎమ్మెల్యేగా గెలిచినా తమను పట్టించుకోదనే భావనలో మధన్ రెడ్డి అనుచరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరడం ఖాయం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆ పార్టీనీ వీడి కాంగ్రెస్ లో చేరడం ఖాయం అంటున్నారు. రెండు పర్యాయాలు నర్సాపూర్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ నుంచి గెలిచిన మదన్ రెడ్డి సీఎం కేసీఆర్ కుటుంబంతో ఎంతో సన్నితంగా ఉండేవారు. కేసీఆర్ తన సహచరుడిగా చెప్పుకోబడిన మదన్ రెడ్డికి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి టికెట్ నిరాకరించారు. హేటీరో కంపెనీ ప్రతిపాదనల మేరకు మాజీమంత్రి సునీత లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ టికెట్ కన్ఫామ్ చేయ డంతో మదన్ రెడ్డి తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఆయనను సీఎం కేసీఆర్ కుటుంబం ఎంతో బుజ్జగించిన ప్పటికీ మదన్ రెడ్డి అనుచరులు మాత్రం సునీత లక్ష్మారెడ్డికి సహకరించడానికి ఇష్టపడట్లేదు. వచ్చే ఎన్నికల్లో తప్పని సరిగా పోటీ చేయాలని మదన్ రెడ్డి పై వత్తిడి తేవడం తో పోటీకి సిద్ధపడినట్లు చెబుతున్నారు. అయితే సునీతను ఓడించానంటే మదన్ రెడ్డి కాంగ్రెస్ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ నుంచి కూడా మదన్ రెడ్డికి టికెట్ ఇవ్వాలని ఆలోచన చేస్తున్నట్లు చెబుతున్నారు బీఆర్ఎస్ ను దెబ్బ తీయాలంటే ఆ పార్టీలో కీలకంగా ఉన్న ఎమ్మెల్యేలను చేర్చుకొని కాంగ్రెస్ నుంచి టికెట్ ఇవ్వడానికి అధిష్టానం సిగ్నలు ఇచ్చినట్లు చెబుతున్నారు ఇప్పటికే మెదక్ జిల్లాలో మెదక్ టికెట్ను టిఆర్ఎస్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కొడుకు మైనపల్లి రోహిత్ కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది అదే తరహాలో నరసాపూర్ టికెట్ను కూడా టిఆర్ ఎస్ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి ఇవ్వాలని కాంగ్రెస్ చేస్తున్నట్లు చెబుతున్నారు.



సీసీ కెమెరాలకు సుస్తి..

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద గల సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి పదేపదే కార్యక్రమాలు చేపడుతున్నా.. స్థానికంగా సరైన నిర్వాహణ లేకపోవడంతో కేవలం పేరుకే అవి వేలాడుతున్నాయి. కాగా ఓ వ్యక్తి గత మంగళవారం బట్టల షాపింగ్ చేసి.. ఆ బట్టల కవరును బైక్‌పై పెట్టి మరో దుకాణానికి వెళ్లాడు. తిరిగి వచ్చి చూసే సరికి కవరు కనిపించలేదు. దీంతో బుధవారం పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయగా.. సీసీ కెమెరాలు పరిశీలిస్తే పనిచేయడం లేదని జవాబు వచ్చింది. దీంతో ఫిర్యాదు దారుడు నిరాశతో వెనుతిరిగి వెళ్లాడు. సీసీ కెమెరాలు పనిచేసి ఉంటే.. తాను కవరు దొరికి ఉండేదేమో అని బాధితుడు వాపోయాడు. కాగా ముఖ్యమైన ప్రదేశాల్లోనే సీసీ కెమెరాలు పని చేయక పోతే.. ఇక నేరాలను ఎలా అదుపు చేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే సీసీ కెమెరాలు పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్టీసీ బతుకమ్మ-దసరా ధమాకా బహుమతి తేదీల్లో మార్పులు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ డిపో లో బతుకమ్మ, దసరా పర్వదినాలను పురస్కరించుకొని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి అందించనున్న నగదు బహుమతి పథకం తేదీల్లో మార్పులు చేశామని డిపో మేనేజర్ బి.సురేఖ తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తొలుత ఈ నెల 21 నుంచి 23 తిరిగి 28 నుంచి 30 వరకు ప్రయాణించే వారికి మాత్రమే నగదు బహుమతి పథకం వర్తింస్తుందని ప్రకటించామన్నారు. కానీ ఈ అవకాశం ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణీకులు అందరూ ఈ బహుమతులకు అర్హులన్నారు.గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ ప్రాంత ప్రజలు గజ్వేల్, ప్రజ్ఞాపూర్, తూప్రాన్ బస్ స్టేషన్లలో మహిళలు, పురుషులకు వేరువేరుగా లక్కీ డ్రా బాక్సులు ఏర్పాటు చేశామన్నారు. తమ ప్రయాణము ముగిసిన తరువాత టికెట్ వెనుక భాగంలో తమ పేరు,ఫోన్ నెంబరు వ్రాసి లక్కీ డ్రా బాక్సులలో వేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలన్నారు. లక్కీ డ్రాలో విజేతలుగా నిలిచే 5 మంది మహిళా ప్రయాణీకులు, 5 మంది పురుష ప్రయాణీకులకు ఒక్కొక్కరికి రూ.9900ల నగదు బహుమతి అందజేస్తమని డిపో మేనేజర్ సురేఖ తన కార్యాలయంలో తెలిపారు.ప్రయాణీకులు సురక్షితమైన,సుఖవంతమైన ప్రయాణమునకు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవలన్నారు. పై తేదీలలో ప్రయాణానికి ముందస్తు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణీకులు ఇట్టి బహుమతులు గెలుచుకొనుటకు అర్హులే అన్నారు .ముందస్తు రిజర్వేషన్ కొరకు వెబ్సైట్ సంప్రదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్ పాల్,ఏస్‌టి ఐ కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-దౌల్తాబాద్

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని స్థానిక ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దొమ్మాట గ్రామం లో ఎన్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో దసరా, దీపావళి పండగ సందర్భంగా క్రీడలను ఏర్పాటు చేసిన కార్య కమానికి ముఖ్యఅతిథిగా హాజరై యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దేశ విదేశాల్లో మంచి ప్రతిభను సాధించిన క్రీడాకారులు నోటికి 99% గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వారన్నారు. ఇలాంటి యువజన సంఘాలు ఏర్పాటు చేసిన క్రీడలను మనమందరం సద్వినియోగం చేసుకొని సోదర భావంతో ఆటల పోటీలను నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సాయిలు ఏఎస్ఆర్ వ్యవసాపకులు నర రాజేందర్ బృందం తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ శరత్, ఎస్పీ రూపేష్
- సరిహద్దు చెక్‌పోస్టు, పోలింగ్ బూత్‌ల పరిశీలన

నవతెలంగాణ-జహీరాబాద్

శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్.శరత్, ఎస్పీ రూపేష్ అన్నారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్‌పోస్టును బుధవారం వారు తనిఖీ చేశారు. అనంతరం జహీరాబాద్ పట్టణంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటర్లకు ఏ విధమైన ఇబ్బందులు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ వి.రఘు, ఆర్డీఓ వెంకటరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





నారాయణఖేడ్‌రూరల్ :

నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదుట గల హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ శరత్, ఎస్పీ రూపేష్, ఆర్డీవో వెంకటేశం పరిశీలిం చారు. కాగా ప్రతీ పోలింగ్ బూత్‌లో తాగునీరు, కరెంటు, బాత్రూం అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నియోజకవర్గంలో 66 సమస్యాత్మక గ్రామాలు ఉన్నాయని.. ఆ గ్రామాలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. సాధారణ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు. ఎలాంటి అవాంత రాలు జరిగినా సహించేది లేదని.. కఠినంగా వ్యవహ రిస్తామన్నారు. ప్రజలు శాంతియుతంగా, సావరస్యంగా ఓటు హక్కును వినియోగించే విధంగా పక్కా ప్రణాళికతో పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకట్ రెడ్డి, సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై విద్య చరణ్ రెడ్డి, తహసీల్దార్ దేవయ్య, ఆర్ఐ శ్యామ్‌రావు, పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల విధుల నుంచి మినహాయించాలి

నవతెలంగాణ-సిద్దిపేట



దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లు పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ , ఇంద్రసేనారెడ్డిలు తెలిపారు. నూతన గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పే ఫిక్సేషన్ ప్రొసీడింగులు తొందరగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎర్ర పార్థసారథి, పంతం నరేష్, చేర్యాల మండలాధ్యక్షులు జంగ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌తో యాదవకుర్మ కుల సంఘం సభ్యులు భేటి

నవతెలంగాణ-తొగుట



మల్లన్నసాగర్ ముంపు గ్రామం ఏటిగడ్డ కిష్టాపూర్ సర్పంచ్ దామ రంచ ప్రతాప్ రెడ్డితో యాదవ కుల సంఘం సభ్యులు బుధవారం భేటి అయ్యారు. మల్లన్నసాగర్ ముంపులో గ్రామం కోల్పోవడం వల్ల వారికి ఉన్న పెండింగ్ సమస్యలు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. కులానికి మల్లన్న దేవాలయం, యాదవ కమ్యూనిటీ భవనం నిర్మాణం చేయాలని కోరారు. అదేవిధంగా కుర్మ కుల దైవం అయిన బీరప్ప దేవాలయం నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ,కుర్మ కుల సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

సీఆర్పీఎఫ్ మహిళా మోటార్ సైకిల్ యాత్రకు గీతం ఆతిథ్యం

- స్వాగతించిన అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఐజీ అనిల్ మింజ్, కమాండెంట్ ఉత్పల్ మోని

నవతెలంగాణ-పటాన్‌చెరు





యశస్విని ఆల్ ఉమెన్ 'మోటార్ సైకిల్ ఎక్స్ పెడిషన్-2033' పేరిట సీఆర్పీఎఫ్ మహిళా అధికారులు నిర్వహిస్తున్న మోటార్ సైకిల్ ర్యాలీని బుధవారం గీతం డీమ్డ్ విశ్వవి ద్యాలయం హైదరాబాద్‌లో సాదరంగా స్వాగతించి, ఆతిథ్యం ఇచ్చారు. సంగారెడ్డి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.చంద్రశేఖర్- ఐఏఎస్, సీఆర్ పీ.ఎఫ్. డిఐజీ అనిల్ మింగ్, కమాండెంట్ ఎర్నల్ మోచి బెశ, అసిస్టెంట్ కమాండెంట్ కిషోర్, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డివివి ఎస్ ఆర్ వర్మ, జిల్లా సంక్షేమ అధికారిణి సీహెచ్. సంధ్యారాణి, సాధన స్వచ్ఛంద సంస్థకు చెందిన పి.మధుసూదన్ రెడ్డి తదితరులు మహిళా బైక్ రైడర్లను శాలువ, పూలగుచ్ఛాలతో స్వాగతించారు. సీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ సురు నేతృత్వంలోని 60 మంది సభ్యుల బృందం (అందులో తెలుగు రాష్ట్రాల వారు 25 మంది) కన్యాకుమారి నుంచి ఈ యాత్ర ఆరంభించి గుజరాత్‌లోని ఏక్తానగర్‌కు చేరుకోవాలని సంకల్పించారు. మార్గం మధ్యలో కొంత సమయం గీతమ్ లో ఆగి యువతతో జాతీయ సమగ్రత, సమైక్యతలను ప్రేరేపించారు. 'బేటీ బచావో, బేటీ పడావో', 'నారీ శక్తి' సందేశాలను వ్యాప్తి చేసి లక్ష్యంతో వారు ఈ యాత్రను చేపట్టారు. ఈ బృంద సభ్యులు దేశంలోని వివిధ ప్రాంతాలను సందర్శిస్తారు. ఈ యాత్ర ఏకకాలంలో శ్రీనగర్, షిల్లాంగ్, కన్యాకుమారి నుంచి అక్టోబర్ 5న ప్రారంభమైంది. ఈ నెలా ఖరు నాటికి మూడు బృందాలు 75 మోటారు సైకిళ్ల పై 15 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల గుండా, దాదాపు పది వేల కిలోమీటర్లు పయనించి, గుజరాత్‌లోని ఏక్తానగర్ కు చేరుకుంటాయి.తన కలలను సాకారం చేసినందుకు వారి కుటుంబాలకు సీఆర్పీఎఫ్ మహిళా అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి వివక్ష లేదా లింగ వ్యపాతం లేకుండా తను ఆకాంక్షలను సాధించడానికి, బాలికలందరికీ సమాన మద్దతు, అవకాశాల ప్రాముఖ్యతను ఈ సంద ర్భంగా వారు నొక్కి చెప్పారు.ఈ సందర్భంగా గీతం, ఎంఎస్ ఆర్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలను అధికారులు అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ యాత్రకు ఆతిథ్యం ఇవ్వడం ద్వారా లింగ భేదం లేకుండా అందరి ఆకాంక్షలను ప్రోత్సహించే మద్దతు ఇచ్చే సమ్మిళిత వాతావరణాన్ని పెంపొందించడానికి గీతం కట్టుబడి ఉందని స్పష్టీకరించారు.



రూ.9 లక్షలతో అమ్మవారికి అలకరణ

నవతెలంగాణ-మర్కుక్

దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన రంగనాయక స్వామి దేవాలయంలో నెలకొల్పిన దుర్గమాత దేవి బుధవారం మహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం మర్కుక్‌లో దుర్గ మాత భక్తులు రూ.9 లక్షల 24 వేల 629తో అమ్మవారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థం ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్ర మంలో రైతు బంధు సమితి అధ్యక్షులు సాయిరెడ్డి చంద్రశేఖ ర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్వి వెంకటేష్ గౌడ్, సాయి కుమార్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వార్డు సభ్యులు అన్నారం బాపురెడ్డి, సీనియర్ నాయకులు శ్రీపాల్ రెడ్డి, పేర్ల సాయికుమార్, శ్రీకాంత్ గౌడ్, జైపాల్ రెడ్డి, శివ గౌడ్, భాస్కర్, బాల నరసయ్య, వినయ్, ప్రవీణ్, సుధాకర్‌రెడ్డి, వినయ్‌చారి, శివ చారి తదితరులున్నారు.

చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి మైనార్టీ యువత



నవతెలంగాణ-సదాశివపేట

మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ కుదూస్ 15వ వార్డ్ ఇన్చార్జీ అయుబ్ ఖురేషి ఆధ్వర్యంలో చింతా ప్రభాకర్ సమక్షంలో మైనార్టీ యువత బుధవారం బీఆర్ఎస్‌లో చేరింది. వారికి కండువాలు కప్పి పార్టీలోకి చింతా ప్రభాకర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుదూస్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనులకు ఆకర్షితులై, యువత బీఆర్ఎస్‌లో చేరుతున్నదన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండి.. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న చింతా ప్రభాకర్‌ను వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవేజ్, వసీం, బిలాల్ ఖాన్, ఇమాన్,ఖురేసి, సోహెల్, ఆపోజి, సిద్దిక్, షోయబ్, కైఫ్, జలీల్, ఇలియాజ్, జహంగీర్, కాజా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-జహీరాబాద్

బూచినేని గ్రామానికి చెందిన మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జహీరాబాద్ ఎమ్మెల్యే సమక్షంలో బుధవారం పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. కాగా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, ఎలక్షన్ ఇంఛార్జి దేవీప్రసాద్, సీడీసీ చైర్మెన్ ఉమాకంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లోకి..

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బుసారెడ్డి పల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు అందోల్ నియోజకవర్గ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. జోగిపేటలోని పార్టీ కార్యాలయంలో పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాటాడుతూ.. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై అనేకమంది పార్టీలో చేరుతున్నారన్నారు. మళ్లీ బీఆర్ఎస్ గెలుస్తుందని.. గ్రామాలభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో పారుక్ హుస్సేన్, రాగూర్ జైపాల్ రెడ్డి, మఠం బిక్షపతి, సర్పంచ్ స్వప్న శేశి కుమార్ పాల్గొన్నారు.



జీఎంఆర్ గెలుపు కోసం తలనీలాల సమర్పణ

నవతెలంగాణ-జిన్నారం

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డ్ సాధించాలని తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామికి తలనీలాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు జిన్నారం మండల సోషల్ మీడియా బీఆర్ఎస్ అధ్యక్షులు నాయి కోటి భీమ్రావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రికార్డ్ మెజారిటీతో విజయం సాధించాలని మొక్కు చెల్లించుకున్నట్లు భీమ్రావు చెప్పారు.



వాహన తనిఖీల్లో రూ.10.5 లక్షలు పట్టివేత

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద బుధవారం చేపట్టిన వాహన తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేని రూ.10.5 లక్షలు పట్టుబడ్డాయని చిరాకుపల్లి ఎస్సై నరేష్ తెలిపారు. మొగుడంపల్లి మండల్ పడియాల్‌తాండా వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా.. ఓ కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.7.5 లక్షలు, మాడ్గి చెక్‌పోస్ట్ వద్ద మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారులోరూ.3.లక్షలు మొత్తంగా రూ.10.5.లక్షలను సీజ్ చేసినట్టు ఎస్సై తెలిపారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్

రంజోలు మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అల్గోల్ మల్లన్న, వార్డు సభ్యులు సహచరులతో కలిసి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఏ.చంద్రశేఖర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. తమ గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంతో సహకరించారని.. అందుకే పార్టీలో చేరినట్టు తెలిపారు.

నవరత్నాలను ప్రవేశపెట్టిన జాతి రత్నాలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

10 ఏండ్లు ఎమ్మెల్యేగా ఉండి ఏమీ చేయలేదు అనడానికి మీరు ప్రవేశపెట్టిన నవరత్నాల మేనిఫెస్టోనే ఒక సర్టిఫికెట్ అని పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే జీఎంఆర్‌పై ఆరోపణలు గుప్పించారు. మండలంలోని ఇస్నాపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. కేసీఆర్ ఇచ్చిన మేనిఫెస్టో పైన మీకే నమ్మకం లేక సొంతంగా నవరత్నాల హామీ ఇచ్చారని.. అలాంటిది ప్రజలు ఎలా నమ్ముతారని విమర్శించారు. అన్యాయాలను, అక్రమాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. అబద్ధపు మాటలను, దొంగ హామీలను నమ్మి మరోసారి మోసపోయే ప్రసక్తే లేదని, కచ్చితంగా న్యాయం వైపు ధర్మం వైపు ప్రజలు నిలిచి సరైన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

నాడు నీటి గోస.. నేడు జలకళ

- అభివృద్ధికి ప్రతీక అమీన్పూర్
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- కేఎస్ఆర్ కాలనీలో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-అమీన్‌పూర్

గత ప్రభుత్వా హయాంలో బిందెడు నీటికోసం అరిగోసం ప్రజలు అరిగోస పడేవారని.. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నేడు ప్రతీరోజు ఇంటింటికి రక్షిత మంచినీరు అందుతున్నదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అలాగే ఇక్కడి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అమీన్‌పూర్‌ను మున్సిపాల్టీగా ఏర్పాటు చేయడంతో పాటు సుమారు రూ.200 కోట్లతో అభివృద్ధికి తార్కానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కేఎస్ఆర్ కాలనీలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పరిపాలన వికేంద్రీకరణ ద్వారా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న సమన్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ అమీర్‌పూర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా రూపొందించారన్నారు. మున్సిపాల్టీగా ఏర్పడిన అనంతరం ప్రతీ కాలనీలో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రతీ ఒక్కరికి నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాలని లక్ష్యంతో మూడు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సైతం మంజూరు చేయించామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో బిందెడు నీటి కోసం రోజుల తరబడి వేచి చూసే పరిస్థితుల నుంచి..నేడు ప్రతిరోజు ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్న ఘనత కేవలం బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గత నాలుగేండ్ల కాలంలో పది మిలియన్ లీటర్ల సామర్థ్యం తో ఐదు భారీ రిజర్వాయర్లు నిర్మించి, మెరుగైన మంచినీటి సౌకర్యాన్ని కల్పించామన్నారు. కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్ళీ తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం బీరంగూడ గోశాలలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనలో..

అమీన్పూర్ మండలం పటేల్ గూడ గ్రామ పరిధిలోని బీఎస్ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శివాలయం, హనుమాన్, వినాయక దేవాలయాల్లో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపనల కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కాలనీ ప్రజలు ఘన స్వాగతం పలికి ఆత్మీయ సన్మానం చేశారు.





సరిహద్దుల్లో పటిష్ట నిఘా ఉండాలి

- జిల్లా కలెక్టర్ శరత్, ఎస్పీ రూపేష్
- పలు చెక్‌పోస్టుల్లో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కర్ణాటక సరిహద్దు చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఉండాలని.. విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శరత్, ఎస్పీ రూపేష్ సంబంధిత పోలీస్ అధికారులకు, మండల అధికారులకు సూచించారు. హుసేల్లి, మల్గి, కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్రమ మద్యం, నగదు తరలి వెళ్లకుండా డేగ కన్నుతో వాహనాలను తనిఖీలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వారి వెంట అడిషనల్ ఎస్పీ అశోక్, జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్, హద్నూర్ ఎస్సై రామనాయుడు, డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, అధికారులు దుర్గయ్య, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మారుతి ఉన్నారు.

సరిహద్దుల్లో మద్యం పట్టివేత..

హుసెల్లి సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కర్ణాటక నుంచి వస్తున్న ఆటోలో 60 బాటిళ్ల మద్యం పట్టుబడిందని హద్నూర్ ఎస్సై రామానాయుడు తెలిపారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేశామన్నారు అక్రమ నగదు, మద్యం తరలిస్తే కేసులు తప్పవని ఎస్సై హెచ్చరించారు.



దామోదర సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన పెద్దరెడ్డిపేట యువకులు

నవతెలంగాణ-పుల్కల్

మండల పరిధిలోని పెద్దరెడ్డిపేట గ్రామానికి చెందిన ఆయా పార్టీల యువ నాయకులు సుమారు 25 మంది బుధవారం జోగిపేటలోని వాసవి కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికి ఒక ఉద్యోగం అని చెప్పి మాట తప్పిందన్నారు. ఇచ్చిన ప్రతీ మాటను నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని.. అందుకే ఈ పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు అంజయ్య, నాయకులు రాజు, ఎన్ఎస్‌యూఐ నాయకులు వినయ్ కుమార్, బోడగామ బస్వరాజ్, నందరి చంద్రశేఖర్, కౌలే సంతోష్ కుమార్, కొత్తగాడి రాకేష్ కుమార్, ఆనంద్ కుమార్, మహేందర్, ఉదయ్ కుమార్, ఉదయ్, ప్రేమ్ చందు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు తట్టా బుట్టా సర్దుకోవాల్సిందే..

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని అభివృద్ధి పనులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రతిపక్షాలు తట్టా బుట్టా సర్దుకోవాల్సిందేనని.. ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మండల పరిధిలోని సెంట్రింగ్ యూనియన్ నాయకులు, సభ్యులు రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేకు ఏకగ్రీవ మద్దతు పలికారు. మంగళవారం రాత్రి పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు నాగేంద్ర ఆధ్వర్యంలో సుమారు 300 మంది సెంట్రింగ్ యూనియన్ సభ్యులు బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణను 10 ఏండ్ల కాలంలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలపరచాలంటే అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. మినీ ఇండియాగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామన్నారు. ప్రధానంగా అసంఘటిత రంగ కార్మిక రంగానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. ఎన్నికల అనంతరం సెంట్రింగ్ కార్మికులకు ఆత్మగౌరభవనం నిర్మించడంతోపాటు అన్ని సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఐదేళ్ల కాలంలో ప్రజల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీ నాయకులు నేడు ఎన్నికల సమయంలో మొసలి కన్నీరు కారుస్తూ అమలకు సాధ్యం కానీ హామీలను ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని, రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్ష ఎలు బాల్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్స్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనం ఖాయం

- హామీ ఇస్తే మాట నిలుపుకున్నది కాంగ్రెస్సే
- సీడబ్ల్యూసీ మెంబర్ దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ-జోగిపేట

వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని సీడబ్ల్యూసీ మెంబర్, ఆందోల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సి.దామోదర రాజనరసింహ అన్నారు. ఆందోల్-జోగిపేట మున్సిపల్ పట్టణంలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల డిక్లరేషన్ పై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.10 ఏండ్ల దోపిడీ రాజకీయానికి కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల ద్వారా చరమ గీతం పాడబోతుందన్నారు. 2023 ఎన్నికల మేనిపేస్టో ను తెలంగాణలో మొదట ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. కాంగ్రెస్ ఆరు డిక్లరేషన్ గ్యారంటీ పథకాలకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తున్నదన్నారు.ప్రజల్లో లభిస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్ మేనిపేస్టోను బీఆర్ఎస్ కాపీ కొట్టిందన్నారు. తెలంగాణలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తితో ఉన్న సీనియర్ నాయకులతో హైకమాండ్ మాట్లాడి సమలోచితంగా నిర్ణయం తీసుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలుపరచలేదన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అంతకుముందు వడ్డెర సంఘానికి చెందిన శ్రీను ఆధ్వర్యంలో సభ్యులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జోగిపేట కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎస్.సురేందర్ గౌడ్, చిట్టిబాబు, రంగ సురేష్, పట్లోళ్ల రేఖ ప్రవీణ్, శంకర్, హరికృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ చింతల సురేష్, మాజీ కౌన్సిలర్లు ప్రదీప్ గౌడ్, శరత్ బాబు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



500 మందితో కాంగ్రెస్‌లోకి ఎంఎన్ఆర్ యువనేత నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-గుమ్మడిదల

సుమారు 500 మంది కార్యకర్తలతో ఎంఎన్ఆర్ యువనేత, గుమ్మడిదల గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎం.నరేందర్‌రెడ్డి త్వరలోనే పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి.. కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు ఎంఎన్ఆర్ యువసేన తెలిపారు. ఈ మేరకు బుధవారం కాటా శ్రీనివాస్ గౌడ్ నరేందర్ రెడ్డి ఇంటికి వచ్చి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కాగా బహిరంగ సభలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో పాటు 500 మంది అనుచర గణంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు నరేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్, గోవర్ధన్‌గౌడ్, జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సోల్లపల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చర్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ గడిలో నూతనంగా నిర్మించిన మెథడిస్ట్ చర్చి ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఏ.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఆయన్ను మెథడిస్ట్ చర్చ్ ఎం.డానియల్ పూలమాల వేసి సత్కరించారు. బిషప్ ఎన్నికల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బిషప్ డైనల్, ఇద్దరు మెథడిస్ట్ అభివృద్ధి కోసం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి, స్టేట్ లీడర్ డిస్టిక్ లే లీడర్ సెరీన్ జాన్, గాడి పాస్టర్ విజయ్ పాల్, సంపత్ లీడర్, రాజ్ కుమార్, నవీన్, సోలమన్, సునీల్,రత్నం, సురేష్, అశోక్, సన్నీ, బబ్లూ, నాథనియల్ పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

కల్లుగీత కార్మిక సంఘం 66వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న గౌడ్ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలోని ప్రజా సంఘాల కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశన్న గౌడ్ మాట్లాడుతూ.. కల్లుగీత కార్మిక సంఘం మొదటి రాష్ట్ర మహాసభ జరిగి 66 ఏండ్లు అయిన సందర్భంగా అక్టోబర్ 20న సుందరయ్య కళానిలయంలో ఉత్సవాలు, సాంస్కృతిక సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నీరా, తాటి ఈత ఉత్పత్తులు, సేఫ్టీ మోకు, సర్దార్ సర్వాయి పాపన్న జీవిత పోరాట చిత్రాల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గీత కార్మికులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ మాట్లాడుతూ.. బొమ్మగాని ధర్మబిక్షం, ఎస్ఆర్ దాట్ల నాయకత్వంలో గీత కార్మికులు ఎదురొంటున్న సమస్యలపై సంఘం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి అనేక హక్కులు సాధించిందన్నారు. వారి స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల ఉపాధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నేడు సంఘం కృషి చేస్తున్నదన్నారు. ఈనెల 19న అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణలు చేయాలని, 21 నుండి పది రోజులపాటు అన్ని జిల్లా కేంద్రాలలో ఉత్సవాలు నిర్వహించాలని సంఘం పిలుపునిచ్చిందన్నారు. అందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్, కృష్ణగౌడ్, శ్రీధర్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, హరీష్ గౌడ్, మల్లేశంగౌడ్ సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు తొలగించి టార్పాలిన్ల ఏర్పాటు



నవతెలంగాణ-కొల్చారం
స్పందన
ఇటీవల 'శిలాఫలకాలకు బతుకమ్మ చీరలు' అనే శీర్షికన మంగళవారం "నవతెలంగాణ" దినపత్రికలో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు బుధవారం స్పందించారు. మండలంలోని పైతర గ్రామంలో ఇటీవల ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ శిలాఫలకాలకు పంచాయతీ అధికారులు బతుకమ్మ చీరలు చుట్టిన విషయం తెలిసిందే. ఎట్టకేలకు పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ సిబ్బందితో వెళ్లి శిలాఫలకాలకు చుట్టిన బతుకమ్మ చీరలను తొలగించి టార్పాలిన్లను చుట్టారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



నవతెలంగాణ-నిజాంపేట
మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామానికి చెందిన బెల్ట్ షాప్ నిర్వాహకుడు శ్రీనివాస్ గౌడ్ 12 బీరు బాటిల్లు, 23 క్వార్టర్లను అక్రమంగా తరలిస్తుండగా ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండలంలోని గ్రామాలలో ఎవరైనా సరే బెల్ట్ షాపులు నిర్వహించరాదని, నిర్వహించినట్లయితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమంగా మద్యం తరలించవద్దని, మద్యం నిల్వ చేసుకోరాదని సూచించారు.

దుర్గా మాతను దర్శించుకున్న వార్డ్ కౌన్సిలర్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్
నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రజ్ఞాపూర్‌లో ప్రతిష్ఠించిన అమ్మవారిని మూడవ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్యముదిరాజ్ దర్శించుకున్నారు. బుధవారం ప్రజ్ఞాపూర్ రామాలయం వద్ద గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్ర లలిత సాయి రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్కంటి నాగరాణి కనకయ్య దంపతులు దుర్గామాత వద్ద ఒక్కరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాహకులు వడ్డేపల్లి ప్రసాద్ స్నేహితులతో కలిసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బి ఆర్ ఎస్ వి టౌన్ వైస్ ప్రెసిడెంట్ సాయి మహేష్, టెంట్ హౌస్ మెతుకు నర్సింహులు, కుర్ర మహేందర్ రెడ్డి, రొట్టెల రవీందర్, ప్రసాద్, గౌడ లక్ష్మీనారాయణ, చందర్, వార్డు సభ్యులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

యూడైస్‌లో పేరుంటేనే పది పరీక్షలకు అనుమతి

- జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట
యూడైస్‌లో పేరుంటేనే పది పరీక్షలకు అనుమతి లభిస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని యాజమాన్యాల, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 2024 మార్చి/ ఏప్రిల్ నెలలో జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల పేర్లను పాఠశాల విద్యాశాఖ పరిధిలోని ఏకీకృత జిల్లా పాఠశాల విద్యా సమాచారం (యూడైస్)లో నమోదు చేయాలన్నారు. యూడైస్‌లో పేరుంటేనే పదో తరగతి పరీక్షలకు అనుమతిస్తారన్నారు. పది పరీక్షలకు ఫీజు చెల్లించిన తర్వాత ఆయా పాఠశాలలు ప్రభుత్వ పరీక్షల విభాగానికి విద్యార్థుల పేర్లు, ఇతర సమగ్ర వివరాలతో కూడిన నామినల్ రోల్స్ పంపిస్తాయన్నారు. అనుమతి లేని పాఠశాలల్లో చదివే పిల్లలను మరో బడి నుంచి పరీక్షలు రాయిస్తున్నారన్నారు. దీనికి అడ్డుకట్ట వేసేందుకే ఇక నుంచి యూడైస్‌లో పేరుంటేనే పదో తరగతి పరీక్షలకు అనుమతిస్తారని తెలిపారు. ఈ నెల 28వ తేది లోపు యూడైస్ పోర్టల్‌లో విద్యార్థుల డేటాను ఆధునికీకరించాలని, దాన్నే నామినల్ రోల్స్ పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.

అలరించిన 'విశ్వతేజ విశ్వోత్సవ్'




నవతెలంగాణ-గజ్వేల్
గజ్వేల్‌లోని స్థానిక విశ్వతేజ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమం 'విశ్వోత్సవ్' ఆద్యంతం వినోదాత్మకంగా కొనసాగింది. పట్టణంలోని ప్రజ్ఞ గార్డెన్లో జరిగిన ఈ వేడుకలో కళాశాల సీనియర్ విద్యార్థులు నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలికారు. బతుకమ్మ వేడుకలతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక, నృత్య, హాస్యభరితమైన వినోదాత్మకతను పండించారు. కళాశాల కరస్పాండెంట్ శౌరయ్య మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, విశ్వతేజ పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నారని గుర్తుచేశారు. ఈ వేడుకలో కళాశాల ప్రిన్సిపాల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు బాలయ్య, శ్రీనివాస్ రెడ్డి, చంద్రం, జలపతి, భాస్కర్, శ్రవణ్, రామచంద్రం, బవాని, రేవతి తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగున అవమానం, అవసరమైతే పార్టీకి రాజీనామా చేస్తాం



నవతెలంగాణ-గజ్వేల్
భారత రాష్ట్ర సమితి గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ సీనియర్లకు అడుగడుగున అవమానం జరుగుతుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టేకులపల్లి రామ్ రెడ్డి, ములుగు మాజీ జెడ్పిటిసి సత్తయ్య, సులోచన సురేష్ గౌడ్‌లు తెలిపారు. బీఆర్ఎస్‌లో ఉన్న తాము అవమానాలకు గురవుతున్నామని ఆవేదన చెందారు. పార్టీ అధిష్టానం పట్టించుకోకపోతే పార్టీకి రాజీనామా చేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ఆత్మాభిమానం కూడా అవసరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో నాయకులకు విలువ ఉండేదని ఈ పార్టీలో విలువలేదని అనుచివేతకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వారు తెలిపారు. పార్టీ అధిష్టానం తక్షణ చర్యలు తీసుకోకపోతే భవిష్యత్ కార్యాచరణ పై ఆలోచిస్తామన్నారు.

లక్ష్మీదేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి



నవతెలంగాణ-కొల్చారం
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు మండలంలోని పైతర గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి బుధవారం లక్ష్మీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు క్రిష్ణ త్రిపాఠి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మీడియా సెంటర్‌లో ఎన్నికల సమాచారం

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా





నవతెలంగాణ-మెదక్
అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ)ను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. మీడియా సెంటర్‌లో ఉన్న సదుపాయాలను, ఎంసీఎంసీ పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటివి సకాలంలో ఆమోదిస్తూ, మంజూరు చేయాలని సూచించారు. శాటిలైట్ ఛానెల్స్‌లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలన్నారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాతే విడుదల చేయాలని వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలను కల్పించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా





నవతెలంగాణ-మెదక్
పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు వెంటనే పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరమ్మత్తు పనులు, పెండింగ్ పనులు ఈ నెల 30వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. మనఊరు, మనబడి పనులు పూర్తి చేయాలని, గ్రామ పంచాయతీ సమన్వయంతో పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్, ఇతర వసతులు కల్పించాలన్నారు. వికలాంగుల కొరకు ర్యాంప్ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అధికారులు జాయింట్ టీమ్‌గా పని చేయాలని, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, బ్యాలెట్ పేపర్ తయారీ, పోలింగ్ స్టేషన్ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్వీప్ కార్యక్రమంలో అన్ని శాఖలు సమన్వయంతో పాల్గొని ఓటింగ్ శాతం పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల పేరుతో మభ్య పెడుతున్న కేసీఆర్

- ఎమ్మెల్యే హనుమంత్ రావు



నవతెలంగాణ-నార్సింగి
ఎన్నికలకు ముందు కొత్త పథకాలు ప్రవేశపెట్టడం ఎన్నికల తర్వాత వాటిని మర్చిపోవడం తెలంగాణ ప్రభుత్వానికి అలవాటైపోయిందని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆరోపించారు. మండల పరిధిలోని జప్తి శివనూరు గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు పేరిట ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని, సంక్షేమ పథకాలు నిరుపేదలకు చేరడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ 6 గ్యారంటీ పథకాలు ప్రవేశపెట్టారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడుతూ కేసులు నమోదు చేసే అధికారులపై కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కే మోహన్, ప్రశాంత్, సత్తయ్య, శంకర్, రాములు, సిద్దయ్య, తాటి సిద్దయ్య, బిక్షపతి, మంగళ శంకర్, కమ్మరి రాజు, బిక్షపతి, మైనారిటీ నాయకులు షేక్ సోహెల్, గౌస్, చిన్న షరీఫ్, నాగరాజు, పోచయ్య, భూమయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

అధికార పార్టీ ఎంపీటీసీ బీజేపీలో చేరిక



నవతెలగాణ-చిలిపిచెడ్
చిలిపిచేడ్ మండల పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన గౌతపుర్ ఎంపీటీసీ సునీత దేవ్ల నాయక్ బుధవారం ఎమ్మెల్యే రఘునందన్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అయోమయంలో పడ్డారు. ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. అజ్జమర్రి మాజీ సర్పంచ్ నగేష్ యాదవ్, కార్యకర్తలు, బీజేపీ రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు కిషన్ నాయక్, జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు గుండం శంకర్, జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, సంతోష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, వెంకటేష్, అధ్యక్షులు సత్యం, సీనియర్ నాయకులు అంబర్‌సింగ్, బిక్షపతి, అంజయ్య, అంబర్‌సింగ్, రమేష్, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు పెద్ద పీట వేసిన సీఎం కేసీఆర్



- ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-నార్సింగి
మండలంలోని వల్లూరు గ్రామంలో బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటించారు. జెడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి, ఎంపీపీ సబిత, ముఖ్య కార్యకర్తలు గ్రామస్తులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. సీఎం కేసీఆర్ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేశారని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గతంలో వల్లూరు గ్రామానికి అనేక నిధులు కేటాయించి అభివృద్ధి చేశామని గ్రామంలో సీసీ రోడ్లు, ఐమాక్స్ లైట్లు నూతనంగా రూ.15 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ ప్రొసీడింగ్స్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆనంద దాస్, మహేశ్వరి, నరేష్, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు మైలారం బాబు, వల్లూరు టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అబ్దుల్ వహీద్, మాజీ సర్పంచులు నర్సింలు, అంబరీష్ నీలకంఠం, బీఆర్ఎస్ నాయకులు తాటికొండ సిద్దు, ప్రభాకర్, నవీన్, శ్రీనివాస్, నాగులు, జనార్ధన్, లక్ష్మీనారాయణ, మహేష్, సురేష్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి



- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్



నవతెలంగాణ-మెదక్
ఐకేపీ కేంద్రాల్లోకి రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యం కొనుగోళ్ల పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సమైక్య కార్యాలయంలో ఏపీఎం, సీసీలకు సన్నాహక సదస్సును డీఎస్ఓ బ్రహ్మారావుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈసారి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బట్టి లారీలు కేటాయించాలన్నారు. అలాగే గోనె సంచులకు సంబంధించి వాట్సప్ ద్వారా ఇండెంట్ పంపిన వారికి 24 నుంచి 48 గంటల్లో గోనె సంచులు సరఫరా చేస్తామని జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరికృష్ణ తెలిపారు. ఈ సంవత్సరం కొత్తగా లారీల ట్రాకింగ్ కోసం యాప్‌ను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎంలు మోహన్, ప్రకాష్ కెనడి, మెరిసిన శ్రీనిధి రీజనల్ మేనేజర్ గంగారాం అన్ని మండలాల సీసీలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు బయో ఫర్టిలైజర్ ఎరువుల పంపిణీ



నవతెలంగాణ-నిజాంపేట
మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో రైతు ఉత్పత్తి దారుల పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు బయో పెస్టిసైడ్ ఎరువులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం తునికి వ్యవసాయ నిపుణులు శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంలో బయోపెర్టిలైజర్ ఎరువులను వాడడం వల్ల సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రైతులు అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. కృషి దివాస్ ప్రణాళికలో భాగంగా 40 మంది ఎస్సీ రైతులకు ఉచితంగా బయోపిస్టిసైడ్ ఎరువులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారి శ్రీనివాస్, అగ్రి ఇంజనీరింగ్ అధికారి ఉదయ్, రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మెన్ నాతి లక్ష్మి గౌడ్, సీఈవో గుమ్ముల సురేష్, రైతులు బైండ్ల అశోక్, కే ఎల్లయ్య జలంధర్ బాల్‌రాజ్, డి.ఎల్లయ్య దశరథం, రాజ్య నర్సింలు, మైసయ్య, బాలరాజవ్వ, పోశవ్వ, ఎల్లవ్వ, సంతోష్, రాజు, చంద్రం పాల్గొన్నారు.

146 నదుల జలాలతో అమ్మవారికి అభిషేకం



నవతెలంగాణ-నిజాంపేట
నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాల్గవ రోజున 146 నదుల నుంచి తీసుకువచ్చిన జలాలతో దుర్గమాతకు అభిషేకం చేశారు. గ్రామంలోని ప్రజలు, భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య యూత్ సభ్యులు ప్రభాకర్ గౌడ్, నరేందర్ గౌడ్, వంశీ గౌడ్, భాస్కర్ గౌడ్, సుచిత్ గౌడ్, భాను గౌడ్, రమేష్ గౌడ్, అరవింద్ గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సిద్దిపేట
గురువారం | 19 అక్టోబరు 2023 | www.navatelangana.com

ఎన్నికల నిర్వహణపై సమావేశం

- ఎన్నికల అధికారి, ఆర్డీవో బెన్ శలోమ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల విధులు నిర్వహించుటకు పీఓ, ఏ పి ఓ, ఓపి ఓలకు బుధవారం రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సమావేశమయ్యారు. హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పీఓ, ఏపిఓ, ఓపిఓలు బాధ్యతగా పని చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి ఎన్నికల నిర్వహణ పైన ట్రైనింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఎన్నికలల్లో విధులు నిర్వహించ వలసిన ప్రతి ఒక్క అధికారి బాధ్యత పని చేయాలన్నారు. ఈ కార్యక్రమములో హుస్నాబాద్ తహసిల్దార్ రవీందర్ రెడ్డి , అక్కన్నపెట తహసిల్దార్ సంజీవ్ కుమార్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ అశోక్ పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-బెజ్జంకి

హైదరాబాద్‌లో ఈ నెల 29,30వ తేదిలలో నిర్వహించనున్న ఏఐవైఎఫ్ 2వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి దొంతరవేణి మహేశ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద ఏఐవైఎఫ్ నాయకులు రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను అవిష్కరించారు.

అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో ప్రతి రోజూ దాతల సహకారంతో అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు నంగునూరి సత్యనారాయణ, నేతి శ్రీనివాస్, దోమకొండ సురేందర్, సతీష్, అంబలి శ్రీనివాస్, మేర శ్రీనివాస్, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మున్సిపల్ కమిషనర్ శంకరయ్య మృతి పట్ల సంతాపం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ వాస్తవ్యులు మున్సిపల్ మాజీ కమిషనర్ గుండోజు శంకరయ్య మృతి పట్ల హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న బుధవారం సంతాపం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ గ్రామపంచాయతీలో వివిధ హోదాల్లో ఉదోగ బాధ్యతలు నిర్వహించి, జనగామ రామగుండం మున్సిపల్‌లో కమిషనర్‌గా సేవలందించిన శంకరయ్య మృతి హుస్నాబాద్ వాసులకు తీరని లోటన్నారు. హుస్నాబాద్ అభివృద్ధిలో శంకరయ్య పాత్ర ఎంతగానో ఉందన్నారు. భవిష్యత్ తరాల కోసం అభివృద్ధి ఎలా ఉండాలని అమలు చేసి చూపించడంలో ఆయన కీలకపాత్ర పోషించారని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత తెలిపారు.

సకల జనుల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం



నవతెలంగాణ-దుబ్బాక

సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని, ఇటీవలే సీఎం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోయే ఇందుకు నిదర్శనమని 14వ వార్డు కౌన్సిలర్ ఆస యాదగిరి అన్నారు. తెలంగాణలోని సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారం చేపట్టబోతుందని, దుబ్బాకలో మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.

అష్టలక్ష్మి సహిత లలితా పరమేశ్వరి దేవాలయంలో లక్ష పుష్పార్చన



నవతెలంగాణ-సిద్దిపేట

దేవీ శర్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాల్గవ రోజు అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు. శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారికి లక్ష పుష్పార్చన చేశారు. సామూహిక కుంకుమార్చనలు, అన్నదానం నిర్వహించారు. ఆలయ అర్చకులు కృపాకర్ చార్యులు, వెంకటాచార్యులు, నిర్వహకులు కిరణ్ కుమార్‌లు మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అష్టలక్ష్మి సహిత లలితా పరమేశ్వరి దేవాలయంలో చండీ హెూమాలు, సామూహిక శ్రీ చక్ర సహిత కుంకుమార్చనలు, ప్రతీ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.

ఎంపీ వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు





నవతెలంగాణ-మిరుదొడ్డి

ఎన్నికల సందర్భంగా మెదక్ ఎంపీ, దుబ్బాక అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎన్నికల అధికారులు, పోలీసులు తనిఖీ చేశారు. అక్బర్ పేట-భూంపల్లి పోలీసులు వాహనాన్ని ఆపాలని కోరిన వెంటనే ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి వాహనాన్ని నిలపడంతో వాహనంలో ఏవైనా వస్తువులు, డబ్బులు ఉన్నాయేమోనని క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనంలో ఏమీ లేకపోవడంతో పోలీసులు వాహనాన్ని పంపించారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యం

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్ పేట-భూంపల్లి మండల కేంద్రానికి వచ్చిన వెంకటయ్యను భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకుడు సుంకరి లింగం, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ, ఇక్కడి ప్రాంత ప్రజల అభ్యున్నతి కోసం తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. అన్ని రంగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎదగాలని సూచించారు.

అభివృద్ధి పేరుతో ప్రజాధనం దోపిడీ

- కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-బెజ్జంకి

గత తొమ్మిదేళ్లుగా మానకొండూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో ప్రజాధనం దోపిడీకి గురైందని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం మండల పరిధిలోని గుండారం, దాచారం, పెరుకబండ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కవ్వంపల్లి సత్యనారాయణ మండల నాయకులతో కలిసి పార్టీ కార్యాలయం వద్ద చేరిన శ్రేణులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. బడుగుబలహీన వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పరిపాలన సాగించడం కాంగ్రెస్ విధానమన్నారు. అభివృద్ధి పనుల పేరుతో ప్రజల సంక్షేమాన్ని మరిచి ప్రజా ధనాన్ని దోచుకోవడమే బీఆర్ఎస్ విధానమని కవ్వంపల్లి అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలను మరోసారి మభ్యపెట్టి మళ్లీ అధికారం చేపట్టడం కోసమే బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను కాపీకొట్టడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు రాష్ట్ర ప్రజలందరి జీవనానికి ఊపిరిలాంటివన్నారు. నాయకులు ఒగ్గు దామోదర్, రత్నాకర్ రెడ్డి, మల్లేశం, ప్రవీన్, చెప్యాల శ్రీనివాస్, మానాల రవి, మధుసూధన్ రెడ్డి తదితరులు హజరయ్యారు.

స్వంత గూటికి కత్తి రమేశ్

మండల కేంద్రానికి చెందిన కవ్వంపల్లి యువసేనా వ్యవస్థాపకుడు కత్తి రమేశ్ బీఆర్ఎస్‌ను వీడి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కవ్వంపల్లి సత్యనారాయణ తన అనుచరుడు కత్తి రమేశ్‌ను పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆత్మీయంగా ఆహ్వానించారు.అనంతరం గుండారం సర్పంచ్ శెట్టి లావణ్య భర్త శెట్టి రాజుకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.



ఐదో రోజు బతుకమ్మ వేడుకలు







నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ ప్రజలు ఎంతో వైభవంగా నిర్వహించుకొనే బతుకమ్మ సంబురాల్లో ఐదో రోజైన బుధవారం వేడుకలు నిర్వహించారు. అట్ల బతుకమ్మ పేరుతో వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చారు. సాయంత్రం ఆటపాటలతో మహిళలు వేడుకలు చేసుకున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

స్థానిక జి.ఎం.ఆర్ కళాశాలలో విద్యార్థినులు, మహిళా అధ్యాపకురాళ్లు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రంగు రంగుల వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా పేర్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెట్ గోపాలరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలతో అలరించారన్నారు. పూలతో దేవుణ్ణి పూజిస్తారని కానీ పూలనే దేవతగా భావించి చేసుకునే ఏకైక తెలంగాణ పండుగ బతుకమ్మ పండుగన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామచంద్రా రెడ్డి, యాజమాన్యం దేవేందర్ రెడ్డి, రాధాకృష్ణ, ఉమాదేవి, నర్సింహులు, శివ, రాములు, రాఘవేంద్ర శర్మ , అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ క్యాంప్ కేడెట్లకు గోల్కొండ ఫోర్ట్ ఆర్టిలరీ సందర్శన





నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఎన్‌సిసి క్యాండిడేట్లకు గోల్కొండ ఫోర్ట్ ఆర్టిలరీ సందర్శనకు తీసుకువెళ్లామని క్యాంపు శిక్షణా అధికారి లెఫ్టినెంట్ కల్నోల్ పైనాకి పేర్కొన్నారు. బుధవారం హైదరాబాదులో ఆయా ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర సముదాయంలో జరుగుతున్న స్పెషల్ నేషనల్ యన్ సీ సీ క్యాంపులో భాగంగా ముఖ్య పట్టణ సందర్శనకు తీసుకువెళ్లామన్నారు. ఉదయం నిర్వహించిన సెమీ ఫైనల్ వాలీ బాల్ పోటీలు తెలంగాణా-ఆంధ్ర ప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ - సిక్కింల మధ్య జరిగిందన్నారు. ఈ పోటీలో తెలంగాణ-ఆంధ్ర ప్రదేశ్, ఢిల్లీ జట్లు గెలుపొంది రేపు జరగబోయే ఫైనల్ మ్యాచ్‌కు ఎంపికైనట్లు క్యాంప్ క్రీడా అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ జైశ్వాల్ తెలిపారు. యస్ యస్ ఐ సీ శిబిర మూడవ పర్యటనలో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కేడెట్లు హైదరాబాద్‌లోని గోల్కొండ ఫోర్ట్, ఆర్టిలరీని సందర్శించినట్లు తెలిపారు. సాయంత్రం 17 డైరెక్టరేట్ కేడెట్లకు గ్రూప్ సాంగ్ పోటీలను నిర్వహించినట్లు కమాండంట్ కల్నోల్ సునీల్ అబ్రహం తెలిపారు. అంతేకాకుండా సంయుక్త శిక్షణా శిబిరంలో భాగంగా కేడెట్లకు సిద్దిపేట రాజగోపాల్ పేట ఫైరింగ్ రేంజ్ వద్ద ఫైరింగ్ శిక్షణ నిర్వహించామన్నారు. గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిములేటర్ ఫైరింగ్ శిక్షణలను ఇచ్చినట్లు క్యాంపు కమ్మాండంట్ లెఫ్టినెంట్ కల్నల్ మధుసూదన్ రావు తెలిపారు.

మోసం చేసిన పార్టీలను భూస్థాపితం చేస్తాం

- 28న గజ్వేల్‌లో మాదిగల విశ్వరూప మహా సభ
- హాజరు కానున్న మంద కృష్ణ మాదిగ



నవతెలంగాణ-గజ్వేల్

త్వరలో జరిగే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి చట్టబద్దత కల్పించాలని ఎంఆర్‌పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో నవంబర్ 7న నిర్వహించే మాదిగల విశ్వ రూప మహా సభను విజయవంతం చేసేందుకుగాను ఈ నెల 28వ తేదిన గజ్వేల్‌లో మాదిగల విశ్వరూప మహా సభ సన్నాహక జిల్లా సదస్సు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరవుతారన్నారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సిద్దిపేట జిల్లా సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగలను మోసం చేసిన అన్ని రాజకీయ పార్టీలను భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి మల్లిగారి యాదగిరి, ఎంఆర్‌పీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ మాదిగ, ఎం ఎస్ పి తెలంగాణ రాష్ట్ర నాయకులు మైస రాములు, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబార్తి యాదగిరి, జిల్లా ఇంఛార్జి సామ్రాట్ ప్రకాష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్క పల్లి రాజు,ఎం ఎస్ పి సిద్దిపేట అసెంబ్లీ ఇంచార్జి పెర్క పర్సరాములు, ఎం ఎస్ పి సీనియర్ నేత పోతగాళ్ల లింగం, ఎం ఈ ఎఫ్ మండల అధ్యక్షుడు ఎస్ శ్రీనివాస్, నాయకులు మహేష్, నవీన్, స్వామి, కర్ణకర్ రవి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మోసపూరిత మాటలను నమ్మొద్దు

- పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం



నవతెలంగాణ-సిద్దిపేట

ఓట్లు దండుకునేందుకు వస్తున్న బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత మాటలను నమ్మొద్దని పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ కుటుంబం అభివృద్ధి చెందిందే తప్ప ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం జరగలేదన్నారు. 9 ఏళ్ల పాలనలో ప్రజల వద్దకు రాని సీఎం ఎన్నికలు ఉండడంతో ఓట్ల కోసం వస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను సీఎం కేసీఆర్ కాపీ కొట్టారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మజార్ మల్లిక్, శ్రీనివాస్ రెడ్డి, గ్యాదర మధు, గయాజుద్దీన్, రాకేష్ యాదవ్, రశద్, రఘుపతి, అనిల్, నవాజ్, జనార్ధన్, స్వామి, చరణ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ గ్రామానికి చెందిన దోమ బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ద నాగరాజు లు బుధవారం మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబానికి వారు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో వార్డ్ సభ్యులు మచ్చ గణేష్, నాయకులు కనకయ్య, నర్సయ్య, సాయి కుమార్, అరుణ్ తదితరులు ఉన్నారు.

కొత్తిండ్ల సత్యంను అరెస్టు చేయాలి

- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, దాసరి ఏగొండ స్వామి





నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సామాజిక ప్రజా సేవకురాలిపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా కామెంట్ చేసిన బిజెపి కిసాన్ మొర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తిండ్ల సత్యంను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేసారు. బుధవారం ఆయన డీబీఎఫ్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దాసరి ఏగొండ స్వామి మాట్లడుతూ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా తన సంపాదనలో సగం నిరుపేద ప్రజలకు, అనాథ పిల్లలకు, పేద కుటుంబాలకు పెడుతూ నిత్యం పరితపించే ప్రజా సేవకురాలిని దూషించడం సిగ్గుచేటన్నారు. ప్రతి రోజు దేశం కోసం ధర్మం కోసం అని మాట్లాడే బీజేపీ నాయకులు మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన కొత్తిండ్ల సత్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు మెట్ల శంకర్,ఎమ్ డి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు పి కిరణ్, జిల్లా అధ్యక్షులు బెజగామ వినయ్ కుమార్, జిల్లా కార్యదర్శి భీమ్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

సామాజిక ప్రజా సేవకురాలిపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా కామెంట్ చేసిన బీజేపీ కిసాన్ మొర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తిండ్ల సత్యంను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పులి కల్పన మాట్లడుతూ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా నిరుపేద ప్రజలకు, అనాథ పిల్లలకు, పేద కుటుంబాలకు నిత్యం సమాజ సేవ చేస్తు పేదల కన్నీళ్ళు తుడుస్తు అండగా ఉండటమే సామాజిక సేవకురాలు చేసిన పాపమా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్,మహమ్మద్ ఉమర్, రాయపోల్ మండల సదర్ యూసుఫ్, మస్తాన్,అలీ,సాధక్, అఫ్జల్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ విజయానికి ఆర్ఎంపీ, పీఎంపీల ఏకగ్రీవ తీర్మానం



నవతెలంగాణ-గజ్వేల్

ఆర్.ఎం.పి, పీఎంపీల రాష్ట్ర నియోజకవర్గ అధ్యక్షులు పంగ మల్లేశం ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గం లోని అన్ని మండలాలకు మున్సిపాలిటీలకు చెందిన ఆర్.ఎం.పి పి.ఎం.పి గ్రామీణ వైద్యులు, కెమిస్ట్ డ్రగ్గిస్ట్ ల్యాబ్ అండ్ టెక్నీషియన్ సంఘాలు కలిసి సీఎం కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. బుధవారం స్థానిక వైష్ణవి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డిలు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లక్ష మెజార్టీ తెచ్చే విధంగా కష్టపడతామని సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రతిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులు కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అండ్ ల్యాబ్ అండ్ టెక్నీషియన్ సంఘాలు, ఆర్ఎంపీలు, పిఎంపి గ్రామీణ వైద్యులు వారికి గుర్తింపు సర్టిఫికెట్ ఇవ్వాలని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకుపోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ శ్రీనివాస్, గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా వర్గల్ మండల పీఎంపీ, ఆర్ఎంపీలు అధ్యక్షులు శ్రీనివాస్, ములుగు మండల అధ్యక్షులు సుధాకర్, కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు కనకయ్య, మర్కుక్ రాములు, జగదేపూర్ వేణుగోపాల్, కొండపాక శంబయ్య ఆర్ఎంపి పి.ఎం.పి గ్రామీణ వైద్యులు కెమిస్ట్రీస్ ల్యాబ్ టెక్నీషియన్ సంఘాల అధ్యక్షులు తదితరులున్నారు.

శ్రీ విద్యాధరి క్షేత్రంలో ఆధ్యాత్మిక వైభవం

- లలితా పరమేశ్వరి దేవి అవతారంలో అమ్మవారు
- అమ్మవారి నామస్మరనతో మార్మోగిన శంభూగిరులు



నవతెలంగాణ-వర్గల్

తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో ఆధ్యాత్మిక వైభవం సంతరించుకుంది. శరన్నవరాత్ర మహెూత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు శ్రీ లలితా పరమేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దివ్యదర్శనం కల్పించారు. కాగా మొదటగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ , బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీ హెూమం, అలంకరణ, ప్రత్యేక పూజాది కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అలాగే భజనలు, నృత్యాలు, ఆధ్యాత్మిక సంబరాల మధ్య భక్తులు, వేద విద్యార్థులు, ఆలయ కమిటీ సభ్యులు గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో శంభూగిరులు అమ్మవారి నామస్మరణతో మార్మోగగా, ఆలయం వద్ద నిర్వహించిన సాంస్కృతిక, సాహిత్య భారత నాట్యం , భజన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ పర్వదినాలలో భాగంగా క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు. అంతేగాకుండా ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు .

గ్రామస్థాయి బూత్ కమిటీ సమావేశం



నవతెలంగాణ-ములుగు

బీఆర్ఎస్ మండల, గ్రామస్థాయి బూత్ కమిటీ ఇన్‌చార్జిలకు ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు వంటేరు ప్రతాప్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ములుగు మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం రాష్ట్రానికి రోల్ మాడల్‌గా మారిందన్నారు. గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి జరిగిందన్నారు. కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలు చాలా చైతన్యవంతులని ప్రతిపక్షాలకు ఓటుతో బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జుబేర్ పాషా, ఎంపీపీలు జెడ్పీటీసీ సర్పంచులు గ్రామ కమిటీ అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బూత్ స్థాయి ఇంచార్జిలు తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలిగి ఉండాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలిగి ఉండాలని హిందూ సేవా సమితి నేరండ్ల నరేష్ అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అనంతరం అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హిందూ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా అమ్మవారి గ్రామంలో ప్రతిష్టించడం జరిగిందని తెలిపారు. అమ్మవారి కృపతో పాడిపంటలు సమృద్ధిగా పండుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దేవరాజు రాజు కుమార్ పాల్గొన్నారు.

దుమ్ము కాలుష్యంతో గ్రామస్తుల ఆగ్రహం

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని గౌరారం శివారు నుంచి గత నాలుగు రోజులుగా భారీ వాహనాల్లో మట్టిని తరలిస్తున్నారు. వర్గల్ గ్రామం మీదుగా వాహనాలు వేగంతో వెళ్లడంతో దుమ్ము దూళితో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం ఉదయం గ్రామస్తులు వాహనాలను అడ్డుకొని గ్రామపంచాయతీ వద్ద నిలిపివేశారు. వాహనాలు నడిచే రోడ్డుపై దుమ్ము దూళి రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు వాహనాలను కదాలనిచ్చారు. మట్టి తవ్వకాలపై మండల తహసీల్దార్ హరి కిరణ్ కుమార్‌ను వివరణ కోరగా మట్టి తవ్వకాలకు అనుమతులు ఉన్నట్లు తెలిపారు.

ఖరగ్‌పూర్ ఐఐటీలో బీటెక్ విద్యార్థి ఉరివేసుకొని బలవన్మరం

- తూప్రాన్ వాసి కేతావత్ కిరణ్‌గా గుర్తింపు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్ :

మెదక్ జిల్లా తూప్రాన్ మండలానికి చెందిన కేతావత్ కిరణ్ ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఈ విద్యార్థి ప్రాజెక్టు వర్క్ వత్తిడిని భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. మంగళవారం రాత్రి దాదాపు 10 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కిరణ్ తండ్రి చందర్ గవర్నమెంట్ టీచర్. తల్లి అనిత ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. కిరణ్ సోదరుడు పవన్ కూడా ఐఐటీ ఖరగ్‌పూర్‌లోనే చదువుతున్నారు. చిన్నప్పటి నుంచి కిరణ్ చదువులో ముందుండేవాడని బంధువులు, సన్నిహితులు చెబుతున్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉన్నతంగా రాణిస్తాడనుకుంటున్న తరుణంలో ఉరి వేసుకొని చనిపోవడంతో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. కిరణ్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొస్తున్నారు.

రైతుల నేస్తం ఉపాధ్యాయుడు పులి రాజు

- నేడు రైతు ఆత్మహత్య గోస పుస్తక ఆవిష్కరణ

నవతెలంగాణ-జగదేవపూర్



తెలంగాణ ప్రాంతంలో దాదాపు రెండు దశాబ్దాల కాలంలో జరిగిన రైతుల ఆత్మహత్యలు, వాటి వెనుక ఉన్న విషాద గాథలకు అక్షర రూపం రైతుల ఆత్మహత్యల గోస ఇది పుస్తక రూపంలో మీ ముందుకు వస్తోంది. రచయిత పులిరాజు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే వారి గోస వినే ప్రయత్నం చేశారు. తాను విన్న తాను చూసిన బతుకుల గురించి ఇందులో పొందుపరిచారు. సెలవు రోజులతో పాటు తనకున్న సెలవులను ఇందుకోసమే ఆయన వాడుకున్నారు. రైతు ఆత్మహత్య అని పత్రికలో వచ్చే వార్తలను చూసి వారి కుటుంబాలను కలిసేవారు. ఇరవై ఏళ్లుగా అత్యంత శ్రద్ధతో ఆయన ఈ కార్యాన్ని కొనసాగిస్తున్నారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణమేమిటనే విషయాన్ని తెలుసుకోవడంతో పాటు ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితి పిల్లల చదువులు ఇలా అన్ని అంశాలను నోట్ చేసుకుంటారు. ఈ జీవితాలను రికార్డు చేసే సమయంలోనే వారికి భరోసా దక్కేలా తనవంతు చొరవ చూపారు. ఈ నెల 19న ఉదయం పది గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సామాజిక విశ్లేషకులు కె.సజయ అధ్యక్షతన ఈ ఆవిష్కరణ ఉంటుంది. ముఖ్య అతిథిగా ఆచార్య కొదండరాం, విశిష్ట అతిథిగా సారంపల్లి మల్లారెడ్డి, ఆత్మీయ అతిథిగా పాకాల శ్రీహరిరావు పాల్గొంటారు. ఉమా సుధీర్ చేతుల మీదుగా పుస్తకావిష్కరణ జరుగుతుంది. సీనియర్ జర్నలిస్టు రాజేందర్ సురకంటి పుస్తక సమీక్ష చేయనున్నారు. రైతులు వ్యవసాయ రంగ నిపుణులు , మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రచయిత పులిరాజు కోరుతున్నారు.



సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి





నవతెలంగాణ-తొగుట

దుబ్బాక అభివృద్ధి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మెదక్ పార్లమెంటు సభ్యులు, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గడీల అనిత లక్ష్మా రెడ్డి నివాసంలో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నూతన పంచాయతీ రాజ్ చట్టం తీసుకు వచ్చిన సీఎం కేసీఆర్ వాటికి ప్రత్యేక నిధులు కేటాయించి వాటి బలోపేతం కోసం కృషి చేయడం గొప్ప విషయం అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ ద్వారా చెరువు కుంటలను అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ అన్నారు. సాగు నీటి సౌకర్యం, 24 గంటల కరెంట్, రైతు బంధు, రైతు బీమా పథకాలతో గ్రామాల్లో పచ్చని పంట పొలాలతో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడిందన్నారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలతో రైతుల ముఖంలో సంతోషం వెల్లి విరుస్తుందన్నారు. యాసంగిలో మండుటెండల్లో కూడవెల్లి వాగు ప్రవాహం మనం ఎప్పుడైనా చూసామా.. చెరువు కుంటల్లోకి నీళు రావడంతో రైతులతో పాటు పశు, పక్ష్యాదులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. తెలంగాణలో మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని, దుబ్బాకలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేసినా చెత్త బుట్టలో వేసినట్లే అవుతుందన్నారు. అనంతరం కాన్గల్ సర్పంచ్ ఎం ప్రేమలా చంద్రారెడ్డి ఇంట్లో 21వ దినోత్సవంలో పాల్గొని బాబును ఆశీర్వదించారు. ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై సిద్దిపేట సురక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ వైస్ ఎంపీపీ పుల్లగుర్ల ఎల్లారెడ్డిని ఎంపీ పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి,వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమల కొమురయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోధనం కనకయ్య, కో అప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, ఎంపీటీసీలు వేల్పుల స్వామి, కొమ్ము శరత్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కుంభాల శ్రీనివాస్, చిలువేరి రాంరెడ్డి, చిలువేరి మల్లారెడ్డి, మార్కెట్, సొసైటీ వైస్ ఛైర్మన్‌లు కంది రాంరెడ్డి, కుర్మ యాదగిరి, నాయకులు సుతారి రమేశ్, కుంభం రఘోత్తం రెడ్డి, మంగ నర్సింలు, బక్క కనకయ్య, బిక్కనూరి శ్రీశైలం, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, తగరం అశోక్, కనకయ్య, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గ్రామాభివృద్ధియే లక్ష్యం

- యువకుల సాయం ఎంతో అవసరం
- తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం సర్పంచ్ బాల నరసింహులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

గ్రామ అభివృద్ధి దేహంగా నిరంతరం కృషి చేస్తూ లింగుపల్లి అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్న సర్పంచ్ బాల నరసింహులు గత సమైక్య పాలనలో లింగుపల్లి అభివృద్ధి ఏమి జరగలేదు చెప్పాలా మధిర గ్రామమైన లింగుపల్లిని ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పడడం మూలంగా నూతనంగా ఏర్ప ఎన్నికైన సర్పంచ్ బాల నరసింహులు గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందడానికి కంకణం కట్టుకున్నారు. గ్రామంలో యువకులు విద్యావేత్తలు మేధావులు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేస్తూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు పూర్తి చేయడం వలన నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు జరిగిందని అన్నారు. ఎన్నో సమస్యలు ఉండేవి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఇంటి ముందు సిసి రోడ్లు ఏర్పాటు చేశారు. గ్రామం ప్రారంభంలోనే రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు గ్రామపంచాయతీతో పాటు ప్రజల సహకారంతో ప్రత్యేకంగా మొక్కలు నాటారు. లింగుపల్లి దళిత గ్రామమైన గతంలో ఏ నాయకుడు పట్టించుకోని దుస్థితి నెలకొందన్నారు. నేడు నూతన గ్రామపంచాయతీ ఏర్పడిన తర్వాత గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందడానికి ఎంతగానో ప్రభుత్వం చొరవ తీసుకొని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మన ఊరు మన గ్రామం కార్యక్రమంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దు గ్రామం అభివృద్ధి చెందే విధంగా ప్రతి ఒక్కరు సహకరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చెందినందుకు కృషి చేస్తున్నారు. గ్రామంలో నూతనంగా అంగన్వాడి కేంద్రం మరియు డంపింగ్ యార్డ్ ,వన నర్సరీ ,పార్క్ తో పాటు అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తూ గ్రామ అభివృద్ధి అడుగుజాడల్లో నడుస్తుంది . సర్పంచ్ బానరసింలు ,పంచాయతీ కార్యదర్శి సహకారంతో గ్రామంలో ఎన్నో పనులు జరుగుతున్నాయి. గత నాలుగైదేళ్ల నుంచి అభివృద్ధి కానీ గ్రామం నేడు స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతున్నారు.



PUBLIC NOTICE

It is here by inform to all the public that my client by name P.Dass David Brainard S/o. P.Andrews Elias,R/o. Bassapur Camp,Harapur Raichur, Karnataka, has lost Original Sale Deed Document No **1907/1995 Book I** dated: **28-03-1995** at SRO Sanga Reddy. While Travelling in a TSRTC Bus from Uppal to Hanamkonda Kazipet, I have lost Original Sale Deed Document near Kazipet Railway Station on 17-10-2023 If any one trace the above said Original Sale Deed, it is Requested to inform,to the above mentioned address. if any one make anykind of transaction through this Document by any one with any one, by misrepresenting this document, will be liable to be Prosecuted by my client.

K. C. RAJU L.L.M
ADVOCATE
HANAMKONDA
Cell:9849207711

LOST OF DOCUMENT

I, SRIDHAR PULI S/o PULI KONDAIAH Aged About 40 years Occ: Govt Employee R/o. H.No:B-15, Gayatri Nagar, Sangareddy Dist, T.S .I have lost My **Original Sale Deed Document No 6915/2022,** While Parked My Two Wheeler Near MPDO office Bypass road Sangareddy. Inspite of my best effort I am unable to trace it, If any One found please **Contact 9490448750**

సమాజంలోని సమస్యలపై ఐక్యంగా పోరాడాలి

- తొగుటలో ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం
- తొగుట ప్రెస్ క్లబ్ అభివృద్ధికి టీయుడబ్ల్యుజే సహకారం
- టీయుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు కె.రంగాచారి



నవతెలంగాణ-తొగుట

జర్నలిస్టులు సమాజంలోని సమస్యల పట్ల నిరంతరం పోరాడి ప్రజాక్షేత్రంలో ఉండాలని టీయుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు కె.రంగాచారి సూచించారు. బుధవారం తొగుట ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని టీయుడబ్ల్యుజే జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు పెద్ది సుభాష్, ఉపాధ్యక్షులు నెళ్లట్ల రమణారావు, నాయిని సంజీవ రెడ్డి, రంగదాంపల్లి శ్రీనివాస్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ తొగుట మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం సంతో షించ దగ్గ విషయమన్నారు. సం ఘంలో జర్నలిస్టుల వృత్తి ఎంతో బాధ్యతతో కూడినదని, సమాజం లో జరుగుతున్న సంఘటనలపై స్పందించి ప్రజలకు చేరవేసే సమయంలో బాధ్యతతో వ్యవహ రించాల్సిన అవసరం ఉందన్నా రు. ఎన్నో కష్టాలకోరుస్తూ జర్నలి స్టులు ప్రజాక్షేత్రంలో వార్తల సేకరణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. టీయుడబ్ల్యుజే సంఘం ఆధ్వర్యం లో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడం కోసం పోరాటా లు చేసి విజయం సాధించామని హర్షం వ్యక్తం చేశారు. సంఘం ఇచ్చే ఉద్యమాలకు జర్నలిస్టులు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. తొగుట ప్రెస్ క్లబ్ సభ్యులు సైతం సంఘం ద్వారా సమాజ హితం కోరే మంచి కార్యక్రమాలు నిర్వహించి పేరు తెచ్చుకోవాలన్నారు. తొగుట ప్రెస్ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం టీయుడబ్ల్యుజే సభ్యులను తొగుట ప్రెస్‌క్లబ్ తరపున ఘనంగా సన్మానించారు. తొగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఉల్లేంగల సాయికుమార్, ఉపాధ్యక్షుడు అనిమెళ్ళ బాల్ నర్సయ్య, ప్రధాన కార్యదర్శి చెరుకు నరేష్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ లింగాల మహేష్, కోశాధికారి జూ పల్లి నర్సింలు, సభ్యు లు అల్వాల కృష్ణ, నాగా ర్జున, షఫీ, లక్ష్మారెడ్డి, కరుణాకర్ రెడ్డి, మలా రెడ్డి, యాదగిరి, మం డల ప్రజా పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
OS.NO: 1033 OF 2023

Between:
Kakarla Lailamma and others ....Plaintiffs
AND
To whom so ever it may concern ...Defendant

NOTICE

To,
To whom so ever it may concern,

Take Notice that the above named Plaintiffs filed the above suit on the file of Hon'ble Principal Junior Civil Judge, at Sangareddy for seeking declaring the legal heirs of deceased Kakarla Venkata Ramaiah S/o Kakarla Subbaiah who died on 28/10/2021 leaving behind the plaintiffs as his legal heirs.

That if anybody is having any objection in declaring the plaintiffs as legal heirs of deceased Kakarla Venkata Ramaiah S/o Kakarla Subbaiah, they may appear before the court on 17/11/2023 at 10.30 AM and file objections or represent the case personally or through advocate.

//By court order//
G.Hanumantha Reddy
Advocate, Sangareddy

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MEDAK
O.S.No.1019 of 2022

Between :
Golla Ramulu Yadav & others .....Plaintiffs
AND
All concerned .....Defendants

NOTICE

To
The Tahsildlar, Chegunta Mandal, CHEGUNTA, Medak

In the above subject matter the suit is filed for declaration of title and successors-in-interest in respect of the suit schedule property and the same is coming up for your appearance and posted the matter on **14-11-2023**.

Take notice that you have to appear either in person or through your counsel on the above mentioned date at 10.30 A.M. If you fail to appear on the said date and time, the matter will be decided in your absence.

(By order of the court)
(T.Krishna Reddy)
Mobile: 9440080796
(B.Nandu Naik)
Mobile: 9493191637
Advocates
Court Road, Medak.
COUNSEL FOR PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE AT: VIKARABAD VIKARABAD DISTRICT
O.S.NO.135 OF 2021

Between:
Smt.Balamani ...Plaintiff
AND
Smt.Boini Sangamma & Others ....Defendants

To,
D3) Smt. Anusha W/o Srinivas D/o. Late.Bakkappa, Aged About 22 years, Occ: Housewife, R/o. Kavampally Village, Munipally Mandal, Sangareddy District.

Whereas the above named plaintiff filed the suit for Partition and Separate Possession in respect of the suit schedule properties i.e., Land bearing Sy.No. 45/EE1 adm Ac.1-00gts, Sy.No. 45/EE2 adm Ac.1-00gts, and Sy.No.45/EE3 adm Ac.0-35gts, totally adm Ac.2-35gts, Situated at Noorullapur Village, Bantwaram Mandal, Vikarabad District. The same is posted to 06-11-2023 for your appearance. Therefore you are required to appear before the above court on 06-11-2023 at 10-30 A.M. in person or through Advocate, failing which the matter will be heard in your notice.

//BY ORDER OF COURT//
K. SRINIVAS RAO
ADVOCATE
R/o. H.No.4-7-226/109,
Saketh Nagar, Vikarabad,
Vikarabad District,
Cell : 9246362213

PUBLIC NOTICE

The general public hereby informed that of **MD.GOUSDDIN S/o.KAMRUDDIN** aged about 58 years, Occ: TS.R.T.C Driver, R/ O. House No. 7-68, Chegunta Village, Chegunta Mandal, Medak Dist., has approached the Shriram Finance Ltd., Medchal Branch, Hyderabad by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approached the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **MD.GOUSDDIN S/o.KAMRUDDIN** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY-A

First Legal Opinion in respect of all that the House No.7-88, with roof shell construction area 885 Sq.ft., total area of 295.5 Sq.Yds., admeasuring 147.75 Sq.Yds., Situated at Chegunta Village Dist., Chegunta Mandal, Medak and bounded by:
NORTH: Open place of Doneer Remain Land
SOUTH: Grampanchayat Way
EAST: 3 Feets Wide Varasandi after Yasmeen House
WEST: Grampanchayat Way

R. VENKATESHWAR RAO
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD.
5-3-29, Near Ramalayam Temple,
Kukatpaly, Hyderabad - 72.
Cell.: 9391093566, 8519985749
Email : Venkateshwarraoadv@gmail.com

BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS/ARBITRATION, AT PATANCHERU
ARB/CF/NO. 129 Of 2023

BETWEEN :
M/S MARGADARSI CHIT FUND PRAIVATE LIMITED, SIDDIPET BRANCH, SIDDIPET DIST., Rep by its Branch Manager Mr.A. Swamy S/o A.Mallaiah a/a 41 Years R/o Siddipet. ...Disputant
AND
Mr. G SRINIVAS & Others ...Opponents

Opponent No.2. Mr. K. Shekhar S/o. K. Kanakaiah, a/a 41 Yrs, W/as. Reserved Sub-Inspector, A.R Platoon-I District police Head Quarters, Karimnagar Dist. R/o H.No.76/21/9, Harihara Nagar, Rekurthi Vill, Karimnagar Mndl & Dist.

Opponent No.3 Mr. M.Ravikumar, S/o. M. Kanakaiah, a/a 40 Yrs, W/as. Sub-Inspector of Police,O/oPolice Station Kaghaznagar, Kumrambheem Asifabad Dist. R/o. H.No.2-70, Koheda Vill & Mndl, Siddipet Dist. ...Opponents

Take notice that, the disputent filled the suit for award/recovery of Rs. 4,57,832/- (Rs. Four Lakhs Fifty Seven Thousand Eight Hundred and Thirty Two Rupees Only) before the Hon'ble Dy. Registrar of chits at Patancheru and case is posted 30.10. 2023 for your appearance. You should appear or can engege an Advocate on your behalf to represent the matter Orelse, case will be decided on the basic of the meterial available on records as per law.

BY ORDER
T.PRAVEEN REDDY
ADVOCATE
Counsel for the Disputent
9440380370
Place: Siddipet.
Dt: 18-10-2023.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-మర్కుక్



మర్కుక్ గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు గజ్వేల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎఫ్డీసీ ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మర్కుక్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రంల సమక్షంలో బుధవారం సాయంత్రం చేరారు. ఈ కార్యక్రమంలో రాజన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మొర్సు సందీప్ రెడ్డి, తోట ప్రవీణ్ గౌడ్, నీలం రమేష్, శిల్పి గారి కుమార్ తదితరులున్నారు.

ఉరేసుకుని వ్యక్తి మృతి

నవతెలంగాణ-కొండపాక



మనస్థాపానికి గురై ఇంట్లో ఉరేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన కుకునూరుపల్లి మండలం పరిధిలోని లకుడారం గ్రామంలో చోటు చేసుకుంది గ్రామానికి చెందిన బొడిగ నరసింహులు (40) తరచూ భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతుండడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కుకునూరుపల్లి ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.

బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామం నుంచి బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తుప్పతి బిక్షపతి ఆధ్వర్యంలో డీసీసీ జిల్లా అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో 50 మంది బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నరన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో గజ్వేల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగుర వేయటం ఖాయమన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసుగు చెందారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా భారీ చేరికలు ఉంటాయన్నారు.

బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలో అభివృద్ధి పనులు

నవతెలంగాణ-తొగుట



బతుకమ్మ పండుగను దృష్టిలో పెట్టుకొని గ్రామ అభివృద్ధి పనులు చేశామని సర్పంచ్ కుంబాల వెంకటమ్మ తెలిపారు. బుధవారం మండలంలోని ఘనపూర్ పెద్ద చెరువు కట్ట మీద విద్యుత్ దీపాల కోసం స్తంభాలు ఏర్పాటు చేశామ న్నారు. అదేవిధంగా ఎల్ఈడి విద్యుత్ లైట్‌లు ఏర్పాటు చేశామన్నారు. పెద్దచెరువుకు వెళ్లే దారిలో (మూడు తొవ్వల నుంచి) గుంతలు ఉండటం వల్ల మొరం పోసి చదును చేశామన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మిరుదొడ్డి



బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామానికి చెందిన కొంతమంది యువకులు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు దిలీప్ రెడ్డి యువకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. మెదక్ ఎంపీ ప్రభాకర్ రెడ్డి దుబ్బాక అభివృద్ధి కోసం కృషి చేయడం సంతోషకరమన్నారు. గ్రామ శాఖ అధ్యక్షులు గున్నమ్మగారి ప్రసాద్ ఉప సర్పంచ్ దిలీప్ రెడ్డి యూత్ నాయకులు నిమ్మ, నితిన్, నానం గణేష్, ఎండి సాదక్, తుడుం సాయిలు, ఎర్రోళ్ల నరేష్, సీనియర్ నాయకులు స్నానం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అవకాశం ఇస్తే గెలుస్తా

- బీజేపీ నాయకులు నాయిని రాజగోపాల్




నవతెలంగాణ-దౌల్తాబాద్

దుబ్బాక నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బీఫామ్ అడిగిన తాను పార్టీ అవకాశం ఇస్తే పోటీ చేసి గెలుస్తానని పులిమామిడి కిష్టాపుపూర్ మాజీ సర్పంచ్, బీజేపీ నాయకుడు నాయిని రాజగోపాల్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో తన మిత్ర బృందంతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయానికి తన శక్తి వంచ లేకుండా కృషి చేశానన్నారు. అందరి సహాయ సహకారాలతో దుబ్బాకలో బీజేపీ జెండా ఎగిరిందన్నారు. తన అభిమానులు కొంతమంది స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని సూచించగా పార్టీ ఆదేశం మేరకు పని చేయాలని విజ్ఞప్తి చేశారు. తన మీద నమ్మకం ఉంచి ఇంతమంది అభిమానులు వచ్చినందుకు అందరికీ రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సత్తురాజి రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సంజీవరెడ్డి,రెడ్డిపల్లి చేగుంట మాజీ ఉపసర్పంచ్ లు బోండ్ల నరసింహులు, పులిమామిడి మాజీ సర్పంచ్ రత్నయ్య రాయపోల్ మండల బిజెపి నాయకులు గల్వ ఉపేందర్ రెడ్డి టి నాయకులు గడ్డం వెంకట్ మధు పెండల బిక్షపతి ముత్యాలు నార్సింగ్ మండల యువ నాయకులు ప్రవీణ్ ఆత్మీయులు సీనియర్ నాయకులు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సునీతా లక్ష్మారెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మిరుదొడ్డి



తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో, రాస మల్ల రాజమణి, ర్యాకం శ్రీరాములు, ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి అక్బర్‌పేట్ భూంపల్లి మండల నాయకులు కె. కుమారస్వామి పాల్గొన్నారు.